


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335

సంపుటి : 3 | సంచిక : 302 | జూన్ 30 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




**మన దునియా,హైదరాబాద్:జూన్ 29**

తెలంగాణ రాష్ట్రం లో రైతు భరోసా నిధుల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి, సర్కార్ కీలక నిర్ణ యం తీసుకుంది. ముందుగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా మధిర వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించాలని మొదట నిర్ణయిం చింది. అక్కడ నుంచే అర్హత ఉన్న అందరి రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలని అధికా రులు సూచించారు.అయితే వర్షాలను దృష్టిలో ఉంచుకొని అధికార యంత్రాం గం వేదికను మార్చింది.రైతు భరోసా నిధుల విడుదల పైనా ఈ రోజు మధ్యాహ్నం స్పష్టత ఇచ్చింది. మధిర నియోజక వర్గంలో జరగాల్సిన రైతు భరోసా సభను తెలంగాణప్రభుత్వం రద్దు చేసింది.రేపు మంగళవారం సాయంత్రం 4గంట లకు హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక లో రైతు భరోసా సభ నిర్వహించేం దుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రైతు భరోసా నిధులను విడుదల చేయడం తోపాటు రైతులను ద్దేశించి మాట్లాడను న్నారు. రాష్ట్రంలో గత రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో సభ నిర్వహణకు వాతా వరణం అనుకూలిం చలేదు. దీంతో రైతు లు,ప్రజల ఇబ్బందు లను దృష్టిలో ఉంచుకుని మధిర రైతు సభను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది. మధిరలో బహిరంగ సభ రద్దయినప్పటి కీ.. నిధుల విడుదల లో ఎలాంటి

(మిగతా 2వ పేజీలో..)

## వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క

జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న సీతక్క

కొత్త పథకం ప్రవేశపెడితే మొత్తం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని వ్యాఖ్య

పీఎం ఆవాస్ యోజన కింద తక్షణమే గృహాలను మంజూరు చేయాలని విన్నపం

వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని మంత్రి సీతక్క కేంద్రానికి తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఆమె... తెలంగాణలో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాల వివరాలను కేంద్రానికి వివరించారు.

(మిగతా 2వ పేజీలో..)



## మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు: మంత్రి పొంగులేటి

మూసీ ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసం అంశాలపై పొంగులేటి సమీక్ష

ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆదేశం

భూములు కోల్పోయే రైతులకు పరిహారం, పునరావాసం కల్పిస్తామని వెల్లడి



మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం

(మిగతా 2వ పేజీలో..)

## నేడు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు!

**మన దునియా,హైదరాబాద్:జూన్ 29**

తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఏపీలో పలు జిల్లా ల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండగా, తెలంగాణలో నాగర్ కర్నూలు, రంగారెడ్డి, నల్గొండ, యాదాద్రి భువనగిరి, జిల్లాల తో పాటు... హన్మ కొండ, వరంగల్, భూపాలపల్లి, జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ప్రజలు, రైతులు ఉరుములు, ఈదురుగాలుల సమయంలో అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు.తుఫాన్ ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెల కొన్నాయి. అయితే.. నైరుతి రుతుపవ నాల ప్రభా

(మిగతా 2వ పేజీలో..)



## కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి... వాటితోనే రేవంత్ గెలిచారా?: కవిత

దేశ వ్యాప్తంగా ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందన్న కవిత

బోధన్ లో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని వెల్లడి

హైదరాబాద్‌లో ఉండే చాలా మందికి ఏపీలో కూడా ఓట్లు ఉన్నాయన్న కవిత

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ హాట్ టాపిక్ గా మారింది. దీనిపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ...

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## నేడు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు!

(మొదటి పేజీ తరువాయి)

వంతో ఆంధ్రప్రదేశ్, తెలం గాణలో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నా యి. ఈ క్రమంలో సోమ వారం ఉత్తరాంధ్ర తీర ప్రాంతము నుండి ఛత్తీస్‌గఢ్ మీదుగా మహారాష్ట్ర వరకు ద్రోణి విస్తరిం చి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపా రు. అంతర్గత కర్ణా టక నుండి రాయల సీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు మరోక ద్రోణి విస్తరించి ఉందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో మరో రెండు రోజులు మేఘావృతమైన వాతావరణంతో పాటు చెదురుమ దురుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, పిడుగులతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## రేపు తెలంగాణ లో రైతు భరోసా నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఆల స్యం జరగకూడదని డిసైడ్ అయ్యారు. కాగా, ఇప్పటికే రైతు భరోసా మార్గదర్శకా లపై సుదీర్ఘ కసరత్తు చేసిన ప్రభుత్వం, అర్హులైన ప్రతి రైతు కూ ఈ సహాయం అందేలా చర్యలు తీసుకుంది. పెట్టు బడి సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వానా కాలం సీజన్‌లో ఈ నిధులు ఎంతో ఊరటనివ్వనున్నాయి. ముఖ్యమంత్రి సభలో నిధులు విడుదల చేయగానే రైతుల ఖాతాల్లో రై తు భరోసా నిధులు జమకానున్నాయి. కాగా, ఈ సారి అర్హత ఉన్న రైతులకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా జూలై 5వ తేదీ వరకు పథకంలో లబ్దిదారులుగా లేని వారికి దరఖాస్తు చేసుకునేందుకు గడువుగా నిర్ణయిం చింది. వారి దరఖా స్తులు పరిశీలన చేసి.. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హత ఉం టే.. వారికీ భరోసా కింద నిధులు అం దించాలని ప్రభు త్వం నిర్ణయించింది.

## మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు: మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

జరగనీయబోమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణ, పునరావాసం అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి... మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకుని భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం, పునరావాసం అందించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరం మరింత అందంగా మారాలని, విస్తృతంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రాజెక్టు వల్ల ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి... వాటితోనే రేవంత్ గెలిచారా?: కవిత

(మొదటి పేజీ తరువాయి)




దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని... దీనిపై ఎన్నికల సంఘం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కేవలం 800 ఓట్లను మాత్రమే తొలగించారని కవిత విమర్శించారు. కానీ తాము క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. అక్కడ ఏకంగా 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు తేలిందని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి 32 వేల మెజారిటీతోనే గెలిచారని.. ఈ డూప్లికేట్ ఓట్లతోనే ఆయన గెలిచారా? అనే అనుమానం తమకు ఉందన్నారు. సినీనటుడు ప్రకాశ్ రాజ్‌కు రెండు వేర్వేరు చోట్ల ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించడానికి ఏడేళ్ల సుదీర్ఘ సమయం పట్టిందని ఈసీని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉండే చాలా మంది ఓటర్లకు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఓట్లు ఉన్నాయని, ఈ డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 'సర్' ప్రక్రియ జరుగుతున్నందున.. రాష్ట్రాల మధ్య ఉన్న ఓటర్ డేటాను లోతుగా పరిశీలన చేయాలని కవిత సూచించారు. ఒక పౌరుడికి దేశంలో ఎక్కడైనా ఒకే ఒక్క చోట మాత్రమే ఓటు ఉండేలా చూడాలని అన్నారు. డూప్లికేట్ ఓట్ల స్కామ్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

జులై 2న వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా? లేక కొత్త పథకం తీసుకురావాలా? అనే అంశంపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని సీతక్క ప్రకటించారు. కొత్త పథకం ప్రవేశపెడితే 100 శాతం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని, ఇది సమస్యాత్మకమని కేంద్రానికి తెలియజేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో 100 శాతం వేతనాల విధానం కొనసాగించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌కు 75 శాతం కేంద్ర వాటా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పీఎం ఆవాస్ యోజన కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో కేటాయింపులు లేవని... ఆ పథకం కింద తక్షణమే గృహాలు మంజూరు చేయాలని సీతక్క కోరారు. పీఎంజీఎస్‌వై రోడ్లకు అటవీ అనుమతులు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణలో జల్ సంచార్ విభాగంలో 13 జాతీయ అవార్డులు సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.

# తెలంగాణలో త్వరలో కమలం వికసిస్తుంది: బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

- తెలంగాణలో త్వరలో బీజేపీ ప్రభుత్వం ఖాయమన్న నితిన్ నబిన్
- బెంగాల్ తరహాలో క్షేత్రస్థాయిలో పనిచేయాలని శ్రేణులకు పిలుపు
- అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని వ్యాఖ్య
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని స్పష్టం



తెలంగాణలో త్వరలోనే భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధికారంలోకి వస్తుందని, రాష్ట్రంలో కమలం వికసించడం ఖాయమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ధీమా వ్యక్తం చేశారు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు మరింత పట్టుదలతో శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఆదివారం హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఆయన శంషాబాద్‌లో రంగారెడ్డి రూరల్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. దీనితో పాటు మరో తొమ్మిది జిల్లాల కార్యాలయాలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పశ్చిమ బెంగాల్‌లో పార్టీ కనబరిచిన పోరాట పటిమను తెలంగాణలోనూ పునరావృతం చేయాలని సూచించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అరాచక పాలన సాగిస్తోందని నితిన్ నబిన్ ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించగా, ఆ ఫలితాన్ని కాంగ్రెస్ తనకనుకూలంగా మార్చుకుని లబ్ది పొందిందని ఆయన వ్యాఖ్యానించారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గల్లీ, మొహల్లాకు పార్టీ సిద్ధాంతాలను, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ 'డబుల్ ఇంజిన్' సర్కారు ఉంటేనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అంతకుముందు, శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న నితిన్ నబిన్‌కు కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, రాష్ట్ర బీజేపీ నేత ఎన్. రాంచందర్ రావు తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన బూత్ అధ్యక్షుల 'విజయ్ సంకల్ప్ సమ్మేళనం'లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

## మూడు నెలల్లో ఎన్నికలు రావొచ్చు.. డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బెంజమిన్‌తో పాటు పలువురు ఏఐఏడీఎంకే నేతలు, కార్యకర్తలు డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడా రు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ లేదన్నారు. 118 సీట్ల మెజారిటీ అవసరం కాగా ఆ పార్టీకి 108 స్థానాలే వచ్చాయని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం ఇతర పార్టీల మద్దతుతోనే కొనసాగుతోందన్నారు. ఇటీవల వరకు డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతోనే ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అలాంటి ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమన్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు.అందుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని స్టాలిన్ సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కాకుండా, ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కోరారు. డీఎంకేను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.టీవీకే ప్రభుత్వంపై కూడా స్టాలిన్ విమర్శలు గుప్పించారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందన్నారు. పెట్టుబడిదా రులు ఇతర రాష్ట్రాలకు వెళు తున్నారని ఆరోపించారు. మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల కేసులు, దోపిడీలు, పెట్రోల్ బాంబు దాడులు, విద్యుత్ కోతలు పెరిగాయని విమర్శించారు.ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కూడా ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు తమిళనాడులో ఉన్న సుపరిపాలన ఇప్పుడు కనిపించడం లేదన్నారు. ప్రజలు విద్యుత్, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పాలన కంటే ప్రచారంపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు సభలా కాకుండా సినిమా షూటింగ్‌లా మారిపోయాయని ఎద్దేవా చేశారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం -- ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.





**మన దునియా,భూపాలపల్లి జిల్లా:జూన్ 29**

భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 19 ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులతో సమీక్షించి, తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, ఫిర్యాదులపై వెంటనే స్పందించి, త్వరితగతిన పరిష్కారం చూపేలా దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేదా మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు మరింత చేరువగా ఉండి సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సమన్వయంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్పై పరిమితి విధింపు ఉత్తర్వులు జారీ చేసిన ..హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్

**మన దునియా,హైదరాబాద్:జూన్ 29**

హైదరాబాద్ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు అప్పులపాలు కాకుండా చూసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇండ్ల పైకప్పు (స్లాబ్)పై పరిమితులు విధిస్తూ హౌసింగ్ శాఖ సెక్రటరీ వీపీ గౌతమ్ జీవో జారీ చేశారు.అవసరం లేకున్నా స్లాబ్ పరిధిని ఇష్టారీతిన పెంచుకుంటూ లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతుండడంతో సర్కార్ ఈ నిబంధనలు తెచ్చింది. క్షేత్రస్థాయిలో స్లాబ్ పరిధిని పొడిగించకుండా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.చాలా చోట్ల మేస్త్రీలు, ఇతరుల మాటలు విని లబ్ధిదారులు స్లాబ్ ఏరియాను భారీగా పెంచేస్తున్నారు. మేస్త్రీలు చదరపు అడుగు నిర్మాణానికి రూ.250 చొప్పున కాంట్రాక్ట్ మాట్లాడుకుంటారు. స్లాబ్ ఎంత పెద్దదైతే తమకు అంత ఎక్కువ కూలీ వస్తుందనే ఆశతో, లబ్ధిదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అనవసరంగా సైజు పెంచుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి ఏఈలు తీసుకెళ్లడంతోనే ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**కొత్త రూల్స్ ఇవే..**

ఇంటి అసలు విస్తీర్ణానికి (ప్లింత్ ఏరియా) కేవలం 25% అదనంగా స్లాబ్




వేసుకోవాలి.400 చదరపు అడుగుల ఇండ్లకు గరిష్టంగా 500 చదరపు అడుగుల వరకు మాత్రమే 600 చదరపు అడుగుల ఇండ్లకు 750 చదరపు అడుగుల వరకే స్లాబ్ వేయాలి.తలుపులు, కిటికీల రక్షణకు స్లాబ్‌ను సాగదీయకుండా కేవలం సన్‌షేడ్లు (సజ్జాలు) మాత్రమే పెట్టుకోవాలి.కొత్త రూల్స్ ప్రస్తుతం స్లాబ్ పనులు కాకుండా ఉన్న ఇండ్లకు, బేస్‌మెంట్, పిల్లర్ల దశల్లో ఉన్న నిర్మాణాలకు ఈ వర్తిస్తాయి.

# అందరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి





**రెండు ట్రాక్టర్లను సీజ్**

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**మన దునియా,గోవిందరావుపేట పసర:జూన్ 29**

ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ సూచనల మేరకు పసర సిఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన రెండు ట్రాక్టర్లను ఆదివారం తనిఖీల సందర్భంగా సీజ్ చేశారు. వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ తదితర పత్రాలను కలిగి ఉండాలని పోలీసులు సూచించారు.తనిఖీల్లో భాగంగా గోవిందరావుపేటకు చెందిన కొత్త శ్రీకాంత్ (32), అలాగే ములుగు మండలం లాలాయిగూడెంకు చెందిన కొట్టెం భరత్ (23) నడుపుతున్న టా25+1820 ట్రాక్టర్‌తో పాటు మరో ట్రాక్టర్‌ను పత్రాలు సక్రమంగా లేకపోవడంతో సీజ్ చేశారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్‌సీ తదితర పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, అందరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్రాలు పరిశీలించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారి



**మన దునియా, జూన్ 29,మంచిర్యాల జిల్లా**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదేవిధంగా మామిడి కూడా ఉపకేంద్రమును గిరిజన ప్రాంతాల్లో గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన ఆకస్మిక తనిఖీ చేపట్టడం జరిగినది పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలంలోని మామిడి గూడ గ్రామంలో ఉప కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు అదేవిధంగా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఐదు సంవత్సరంలోపు పిల్లలు ఉన్న ఇండ్లలో తనిఖీ చేయడము జరిగినది అందిస్తున్న వైద్య సేవల పైన సంతృప్తి వ్యక్తం చేసినారు అదేవిధంగా సర్ కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న సర్వీసెస్ పైన చూడడం జరిగినది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మందమరిలో వైద్యాధికారి వైద్య సిబ్బందితో సమీక్ష చేయడము పల్స్ పోలియో కార్యక్రమం జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించడము అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడము ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయడం సరైన సమయంలో మందులు అందజేయడం డయాబెటిస్ బిపి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల వివరములను ఉంచుకొనడం పర్యవేక్షణ చేయాలని ఆదేశించినారు అదేవిధంగా క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా రోగులను గుర్తించడం నిశ్చయి పోర్టల్ లో నమోదు చేయడము ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పోషకాహారం కోసం వ్యాధిగ్రస్తులకు ఎన్జీవోలను గుర్తించడం అదేవిధంగా ఫోర్ టేబుల్ ఎక్రే మిషన్ ద్వారా పరీక్షలు చేయడము మాతా శిశు సంరక్షణలో భాగంగా మందశాతం గర్భవతుల నమోదు వైద్యాధికారి ద్వారా నాలుగు విడతల పరీక్షలు చేయించడం ప్రతి వివరములను మాతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేయడము హై రిస్క్ గర్భవతుల వివరములను వైద్యాధికారి దగ్గర ఉంచుకొనడం చేయాలని సాధారణ ప్రసవాల కోసం తల్లులను సన్నద్ధం చేయాలని ఆదేశించినారు ఆసుపత్రిలో ప్రసవాలు తల్లి బిడ్డలకు క్షేమము అదే విధంగా అన్ని రకాల వ్యాక్సినేషన్లను సరైన సమయంలో అందించాలని జిల్లాలో 14 సంవత్సరములు నిండిన బాలికలకు అందరికీ హెచ్పీవీ వ్యాక్సినేషన్ను అందజేయాలని దీనిద్వారా మన రాష్ట్ర ప్రభుత్వము ఉచితంగా అందిస్తున్న గర్భాశయ ముఖ క్యాన్సర్ కు నివారణ కోసం ఇచ్చు ఈ వ్యాక్సినేషన్ను 14 సంవత్సరములు నిండిన ఆడపిల్లలకు ఇప్పించాలని అవగాహన కలిగించాలని ఆదేశించినారు జాతీయ కీటక జనిత వ్యాధులు దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆశ,ఆరోగ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌కు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

**మన దునియా,వరంగల్:జూన్ 29**

వరంగల్ కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి వస్తుంటారు.అయితే, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా పోలీసు కానిస్టేబుల్ ప్రజలతో దురుసుగా, అమర్యాదగా మాట్లాడుతున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.సమస్యలతో వచ్చిన వృద్ధులు, మహిళలు, పేద ప్రజలతో మరింత సహనంతో, మర్యాదగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.ఒకవైపు కలెక్టర్ ప్రజల సమస్యలను ఓపికగా వింటూ మర్యాదగా స్పందిస్తుండగా, మరోవైపు భద్రతా సిబ్బంది నుంచి ఇలాంటి ప్రవర్తన ఎదురవడం తమను బాధిస్తోందని కొందరు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సేవలో ఉన్న అధికారులు, సిబ్బంది సమస్యలతో వచ్చే వారితో గౌరవంగా వ్యవహరిస్తే ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# నిధులు రెడీ... జూన్ 30 నుంచే వానకాలం రైతుభరోసా..రైతుల అకౌంట్లో 9వేల కోట్లు

- ఖమ్మం సభ నుంచి మొదలు
- పెట్టుబడి సాయం పంపిణీకి రూ. 9 వేల కోట్లు
- జులై 15లోపు రైతులందరికీ పూర్తిగా జమ చేసేలా ప్రణాళిక
- బ్యాంకుల్లో క్యాష్ సర్దుబాటు చేయాలని ఆర్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ
- ఉద్యోగుల బకాయిలకు రూ. 2 వేల కోట్లు
- శాలరీలు, పెన్షన్లు, స్కీమ్‌లతో జులై ఒక్క నెలలోనే
- దాదాపు 20 వేల కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం
- ఆర్‌బీఐ నుంచి 11,500 కోట్ల రుణం
- తీసుకోవడంతోపాటు రాష్ట్ర సొంత ఆదాయం సర్దుబాటు

**మన దునియా,ఖమ్మం:జూన్ 29**

రాష్ట్రంలోని అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులను సిద్ధం చేసింది. వానాకాలం సీజన్ 'రైతు భరోసా' పథకం పంపిణీ ప్రక్రియ ఈ నెల 30 నుంచి ప్రారంభం కానుంది. ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ వేదికగా ఎకరాకు రూ.6 వేల చొప్పున జమ చేసేందుకు సర్కారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకుగాను ఆర్థిక శాఖ ఇప్పటికే రూ.9 వేల కోట్లు సిద్ధం చేసినట్టు సమాచారం. రాబోయే జులై 15వ తేదీ కల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన రైతులందరి ఖాతాల్లోకి ఈ నిధులు పూర్తిగా చేరేలా ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికనురూపొందించుకొని ముందుకు సాగుతోంది. క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, బ్యాంకుల ద్వారా నేరుగా నగదు బదిలీ చేసేందుకు అవసరమైన అన్ని రకాల సాంకేతిక, పరిపాలనాపరమైన అనుమతులను సంబంధిత అధికారులు ఇప్పటికే పూర్తి చేస్తున్నారు. రైతు భరోసా నిధులు మొత్తం 10--15 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ కానున్న నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుగా పలు కీలక చర్యలు చేపట్టింది. దీంతోపాటు ఉద్యోగుల బకాయిలకు రూ. 2 వేల కోట్లు , వారి శాలరీలు, పెన్షన్లు, ఆసరా పింఛన్లు ఇవ్వనున్నందున క్షేత్రస్థాయిలో ఎక్కడా నగదు కొరత రాకుండా చూసేందుకు, బ్యాంకుల్లో తగినంత క్యాష్ సర్దుబాటు చేయాలని కోరుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసినట్టు తెలుస్తోంది.జులై మొదటి రెండు వారాల పాటు రైతుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున, బ్యాంకింగ్ సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ




ఉన్నతాధికారులు కూడా స్థానిక బ్యాంకు ప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**70 లక్షల మంది రైతులకు.. కోటి 50 లక్షల ఎకరాలకు**

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70 లక్షల మంది రైతులకు.. కోటి 50 లక్షల ఎకరాలకు.. ఎకరాకు 6 వేల చొప్పున జమ చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు. పెట్టుబడి సాయంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి నిధులు కేటాయించింది. ఉద్యోగులకు దీర్ఘకాలంగా బకాయి ఉన్న వివిధ రకాల ఏరియర్స్ చెల్లింపుల కోసం ప్రతినెలా ఇస్తామని చెప్పిన దాదాపు రూ.2వేల కోట్లను ప్రత్యేకంగా సిద్ధం చేసింది. ఈ బకాయిలను కూడా జులై నెలలోనే పూర్తిగా క్లియర్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అటు అన్నదాతలకు పెట్టుబడి సాయం అందిస్తూనే, ఇటు ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపించే ఉద్యోగుల బకాయిలను చెల్లించనుంది. రాబోయే జులై నెలలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, పరిపాలన కోసం అత్యంత భారీ స్థాయిలో నిధులను ఖర్చు చేయబోతోంది. సాధారణంగా వచ్చే నెలవారీ ఉద్యోగుల శాలరీలు, పెన్షన్లకు రూ. 6 వేల కోట్లతోపాటు రైతు భరోసా, ఉద్యోగుల బకాయిలులాంటి ఇతర ముఖ్యమైన పథకాలను కలుపుకొని జులై ఒక్క నెలలోనే దాదాపు రూ.20వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ అంచనా వేసింది.ఇంతటి భారీ మొత్తాన్ని ఒకేసారి సర్దుబాటు చేయడం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ కావడంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దీనికోసం ఆర్‌బీఐ నుంచి సుమారు రూ.11,500 కోట్ల మేర రుణం సేకరించడంతోపాటు రాష్ట్రానికి వచ్చే సొంత ఆదాయ వనరులను (స్టేట్ ఓన్ రెవెన్యూ) కూడా దీనికి తగ్గట్టుగా మళ్లించనున్నారు. ఈ రెండు మార్గాల ద్వారా లభించే నిధులను సమర్థవంతంగా మేనేజ్ చేస్తూ, ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు రాకుండా జులై నెల ఖర్చులను అధిగమించేందుకు ఆర్థిక శాఖ పూర్తి కసరత్తు చేస్తోంది.

# వాజేడు మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ సర్వే



**మన దునియా ,వాజేడు ,జూన్ 29**

ములుగు జిల్లా వాజేడు మండలంలో ఎస్ ఐ ఆర్ సర్వే గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో సర్పంచ్ ,బోదేబొయిన భరత్ కుమార్ , జి పి ఓ , సెక్రెటరీ గ్రామస్తులు గుమ్మడిదొడ్డి ,ఎంపీపీ స్కూల్, హెచ్ ఎం సర్వేలో పాల్గొన్నారు చంద్రుపట్ల గ్రామపంచాయతీలు లో బి ఎల్ ఓ ఆలం పద్మ ఎస్ ఐ ఆర్ సర్వే నిర్వహించారు ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు జరగకుండా సర్వే చేస్తున్నామని బి ఎల్ ఓ ,ఆలం పద్మ తెలిపారు




# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో లేజర్ లైట్ల కలకలం..




**మన దునియా,హైదరాబాద్: శంషాబాద్:జూన్ 29**

హైదరాబాద్: శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం అర్ధరాత్రి లేజర్ లైట్లు కలకలం రేపాయి. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి వస్తున్న లుఫ్తాన్సా విమానం హైదరాబాద్‌కు చేరుకుని ల్యాండింగ్‌కు సిద్ధమైంది. అయితే, అదే సమయంలో లేజర్ లైట్లు విమానం కాక్‌పిట్ వైపు ప్రసరించాయి. పైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా విమానం సురక్షితంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. లేజర్ కాంతులు పైలట్ల దృష్టిని తాత్కాలికంగా దెబ్బతీసే అవకాశం ఉంది. ల్యాండింగ్ సమయంలో ఇది అత్యంత ప్రమాదకరం. దీంతో ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పైలట్ వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు సమాచారం అందించారు. పైలట్ ఫిర్యాదు మేరకు విమానాశ్రయ అధికారులు, భద్రతా విభాగాలు ఘటనపై దర్యాప్తు ప్రారంభించాయి. లేజర్ లైట్లు ఏ ప్రాంతం నుంచి ప్రసరించాయనే అంశంపై సీసీటీవీ ఫుటేజ్‌తో పాటు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. విమానాల టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో లేజర్ లైట్ల వినియోగం అత్యంత ప్రమాదకరమని ఏటీసీ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు..

# వర్షం ఎఫెక్ట్.. మధిర రైతు ఆశీర్వాద సభ రద్దు.. హైదరాబాద్‌కు షిఫ్ట్

**మన దునియా,హైదరాబాద్, జూన్ 29**

ఖమ్మం జిల్లా మధిరలో రేపు(మంగళవారం) జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ రద్దైంది. వర్షాల కారణంగా సభ నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో మధిరలో జరగాల్సిన సీఎం రేవంత్ రెడ్డి సభలో మార్పులు చేశారు. రేపు సాయంత్రం హైదరాబాద్ శిల్పకళా వేదికలో రైతుభరోసా పంపిణీ సదస్సు నిర్వహించనున్నారు. ఇక్కడి నుంచే ముఖ్యమంత్రి.. రైతుభరోసా నిధులను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మంత్రులు, అధికారులను సీఎం ఆదేశించారు.మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురంలో రేపు రైతు ఆశీర్వాద సభ జరగాల్సి ఉంది. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై.. రైతుభరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. దాదాపు లక్ష మందితో సభ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుని... అందుకు తగ్గట్టుగా జగన్నాథపురంలో ఏర్పాట్లు చేశారు.అయితే, రెండు రోజులుగా కురుస్తున్న భారీగా వర్షాలకు సభా ప్రాంగణంలో పెద్దఎత్తున వరద నీరు చేరుకుంది. దీంతో సభ నిర్వహించేందుకు అవకాశం లేదని మంత్రులు,




సీఎంవో కార్యాలయానికి జిల్లా అధికారులు తెలియజేశారు. దీంతో ప్రభుత్వం మధిరలో సభను రద్దు చేసి.. సభా వేదికను హైదరాబాద్‌కు మార్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి రైతులు తమ తమ రైతు వేదికల నుంచి ఈ సమావేశంలో పాల్గొననున్నారు..

# ఇద్దరు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి

**మన దునియా నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో పదోన్నతుల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పదోన్నతి పొందిన సిబ్బంది సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. కొంతకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న సిబ్బందికి హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి లభించడంతో పోలీసు శాఖలో ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి లభించిన జి.లింగం, బి. శివకుమార్ గౌడ్ లకు విధి నిర్వహణలో మరింత నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.








మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ప్రజావాణికి 122 ఫిర్యాదులు





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మన దునియా:**


ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు డీఆర్డీఓ సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వేసవి సెలవుల అనంతరం విద్యా సంస్థలు తిరిగి ప్రారంభం అయిన నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు క్షేత్రస్థాయిలో విధిగా సందర్శిస్తూ సౌకర్యాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెలబ్రిటీల మెరుపు మీ సొంతం.. గ్లోయింగ్ స్కిన్ కోసం కొన్ని చిట్కాలు

సెలబ్రిటీలలా మెరిసిపోయే చర్మ సౌందర్యం పొందాలని చాలామంది మహిళలు కోరుకుంటారు. అయితే అది కేవలం కొందరికే సాధ్యమని అనుకుంటే పొరపాటే. సరైన జాగ్రత్తలు, కాస్త సమయం కేటాయిస్తే ఎవరైనా సరే సహజమైన, ఆరోగ్యకరమైన గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. డెర్మటాలజిస్టులు, మేకప్ ఆర్టిస్టులు మెరిసే చర్మం కోసం పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ఒక్కటే మంత్రం అంటూ ఏదీ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మంచి ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన స్కిన్‌కేర్ రొటీన్ పాటించడం వంటివి చాలా అవసరం. ముఖ్యంగా కొన్ని అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా చర్మంలో స్పష్టమైన మార్పు చూడవచ్చని వారు వివరిస్తున్నారు.

**నిపుణులు సూచిస్తున్న కొన్ని ముఖ్యమైన చిట్కాలు:**

ఎస్పీఎఫ్ తప్పనిసరి: చర్మానికి 90% నష్టం సూర్యరశ్మి వల్లే కలుగుతుంది. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ బ్రాడ్ స్పెక్ట్రమ్ ఎస్పీఎఫ్ (కనీసం) 50 ఉన్న సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కిటికీల నుంచి వచ్చే యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. అసలు ఎస్పీఎఫ్ (కనీసం) అంటే సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్. ఇది సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన యూవీబీ కిరణాల నుంచి మన చర్మానికి ఎంత రక్షణ లభిస్తుందో సూచిస్తుంది. ఉదాహరణకు, ఎస్పీఎఫ్ 50 రాసుకుంటే, సాధారణం కంటే 50 రెట్లు ఎక్కువ సమయం చర్మం సురక్షితంగా ఉంటుందని అర్థం.తేమ (మాయిశ్చర్) కీలకం: చర్మం పొడిబారినట్లు అనిపిస్తే, హైల్యూరోనిక్ యాసిడ్ ఉన్న సీరమ్ లేదా మాయిశ్చరైజర్ వాడాలి. ఇది నీటిని ఆకర్షించి చర్మాన్ని లోపలి నుంచి తేమగా, కాంతివంతంగా మారుస్తుంది. ఆహారం, వ్యాయామం: ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలి. అలాగే, రోజూ చేసే వ్యాయామం రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది. మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల చర్మం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. యాక్టివ్ ఇంగ్రీడియంట్స్: చర్మం నిస్తేజంగా, డల్‌గా కనిపిస్తే రెటినాల్ (విటమిన్ ఎ) వాడకం మేలు చేస్తుంది. ఇది కొత్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. అయితే, దీనిని నిపుణుల సలహా మేరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి.ఈ చిట్కాలతో పాటు తగినంత నిద్ర, ఒత్తిడిని జయించడం వంటివి పాటిస్తే చర్మం సహజంగానే ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.



# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.


# సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?



ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

# బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎమ్జి పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.



# లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్: అర్హత ప్రక్రియ ఖరారు.. పురుషులు, మహిళలకు వేర్వేరు నిబంధనలు

### 128 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌లోకి క్రికెట్ పునరాగమనం

### లాస్ ఏంజిల్స్ 2028 క్రీడలకు అర్హత ప్రక్రియను ఖరారు చేసిన ఐఓసీ

### పురుషులు, మహిళల విభాగాల్లో ఆరేసి జట్లు.. టీ20 ఫార్మాట్‌లో పోటీ

### పురుషులకు ర్యాంకుల ఆధారంగా, మహిళలకు వరల్డ్ కప్ ప్రదర్శనతో అర్హత

### ఆతిథ్య దేశంగా అమెరికాకు నేరుగా ప్రవేశం.. కానీ ఓ షరతు!




128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనానికి మార్గం సుగమమైంది. 2028లో జరగనున్న లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీల కోసం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) అర్హత ప్రక్రియను అధికారికంగా ఆమోదించింది. పురుషుల, మహిళల విభాగాల్లో టీ20 ఫార్మాట్‌లో ఈ పోటీలు జరగనుండగా, ఒక్కో విభాగంలో 6 జట్లు పాల్గొంటాయి.పురుషుల విభాగానికి వచ్చేసరికి, ఐసీసీ టీ20 ర్యాంకుల ఆధారంగా నాలుగు జట్లు నేరుగా అర్హత సాధిస్తాయి. అయితే, టాప్-4 జట్లకు కాకుండా నాలుగు వేర్వేరు ఖండాల నుంచి టాప్ ర్యాంకుల్లో ఉన్న జట్లకు ఈ అవకాశం దక్కుతుంది. 2026 డిసెంబర్ 31 నాటికి ఉన్న ర్యాంకులను దీనికి ప్రామాణికంగా తీసుకుంటారు. ఆతిథ్య దేశం అమెరికాకు ఒక బెర్త్ ఖరారైంది. అయితే, అర్హత వ్యవధిలోపు ఆ జట్టు ఐసీసీ టాప్-15 ర్యాంకుల్లో ఒక్కసారైనా చోటు దక్కించుకోవాల్సి ఉంటుంది. మిగిలిన ఒక స్థానం కోసం 'ఫైనల్ ఒలింపిక్ గ్లోబల్ క్వాలిఫికేషన్ టోర్నమెంట్' నిర్వహిస్తారు. మహిళల విభాగంలో మాత్రం ఈ ప్రక్రియ భిన్నంగా ఉంది. ర్యాంకులకు బదులుగా 2026లో జరిగే ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ ప్రదర్శన ఆధారంగా నాలుగు జట్లు నేరుగా క్వాలిఫై అవుతాయి. ఈ టోర్నీలో నాలుగు వేర్వేరు ఖండాల నుంచి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జట్లకు ఒలింపిక్ బెర్త్‌లు లభిస్తాయి. పురుషుల మాదిరిగానే అమెరికాకు ఆతిథ్య కోటాలో చోటు దక్కగా, చివరి స్థానాన్ని గ్లోబల్ క్వాలిఫయర్ ద్వారా భర్తీ చేస్తారు. వెస్టిండీస్ జట్టు ఐసీసీ టోర్నీలలో ఆడుతున్నప్పటికీ, దానికి ఒలింపిక్ గుర్తింపు లేదు. ఒకవేళ ఆ జట్టు గ్లోబల్ క్వాలిఫయర్‌కు అర్హత సాధిస్తే, దాని సభ్య దేశాల మధ్య ప్రత్యేక టోర్నీ నిర్వహించి విజేతను క్వాలిఫయర్‌కు పంపుతారు. ఇక గ్రేట్ బ్రిటన్ తరఫున ఇంగ్లండ్ జట్టే అర్హత ప్రక్రియలో పాల్గొంటుందని ఐసీసీ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరికపై ఒక ముఖ్యమైన ముందడుగు పడినట్లయింది.

# ఐర్లాండ్ చేతిలో ఘోర పరాజయం.. ఐపీఎల్ కింగ్ వైభవ్ సూర్యవంశీని పక్కనబెట్టడంపై రగులుతున్న రచ్చ!



### ఐర్లాండ్ చేతిలో టీమిండియా 0-2తో సిరీస్ ఓటమి

### వైభవ్ సూర్యవంశీని బెంచ్‌కే పరిమితం చేయడంపై విమర్శలు

### వైభవ్‌ను ఆడించాల్సిందన్న సునీల్ గవాస్కర్

### సెలక్టర్లను వెనకేసుకొచ్చిన రవిచంద్రన్ అశ్విన్

ఐర్లాండ్ గడ్డపై టీమిండియా ఘోర పరాజయం.. భారత క్రికెట్ వర్గాల్లో తీవ్ర కలకలానికి దారితీసింది. లో-ర్యాంక్ జట్టు చేతిలో భారత్ 0-2తో సిరీస్ కోల్పోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఐపీఎల్ స్టార్, 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోకపోవడంపై మాజీ క్రికెటర్లు, అభిమానుల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది.ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసి 'ఆరెంజ్ క్యాప్'తో పాటు 'మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్' అవార్డును సొంతం చేసుకున్న వైభవ్ సూర్యవంశీ.. ఐర్లాండ్ లాంటి చిన్న సిరీస్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేస్తాడని అందరూ ఆశించారు. యువ ఆటగాళ్లను పరీక్షించడానికి ఇది సరైన వేదిక అయినప్పటికీ, మేనేజ్‌మెంట్ మాత్రం పాత కోర్ టీమ్‌నే నమ్ముకుంది. ఈ నిర్ణయమే జట్టు ఘోర ఓటమికి కారణమైందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ ఎంపికపై భారత లెజెండ్ సునీల్ గవాస్కర్ తీవ్రంగా స్పందించాడు. "వైభవ్ సూర్యవంశీ ఉన్న ఫామ్‌కు అతడిని ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆడించాల్సింది. జులై 1 నుంచి ఇంగ్లండ్‌తో ప్రారంభం కాబోయే సిరీస్ తొలి మ్యాచ్ నుంచైనా అతడికి తుది జట్టులో అవకాశం ఇవ్వాలి" అని డిమాండ్ చేశాడు. మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ సైతం సెలక్షన్ తీరును తప్పుపట్టగా, మనోజ్ తివారీ కోచింగ్ స్టాఫ్ పక్షపాత ధోరణిపై మండిపడ్డాడు. అయితే, సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రం టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని సమర్థించాడు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ లాంటి ఆటగాళ్లకు మరికొన్ని అవకాశాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, వైభవ్‌కు జింబాబ్వే లాంటి టూర్లలో ఛాన్స్ ఇవ్వొచ్చని అభిప్రాయపడ్డాడు.

# వైభవ్‌ను అందుకే తుది జట్టులోకి తీసుకోవడం లేదు: టీమిండియా అసిస్టెంట్ కోచ్

### 15 ఏళ్ల వైభవ్ అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధంగా ఉన్నాడన్న భారత అసిస్టెంట్ కోచ్

### అయితే, జట్టులోకి రావాలంటే అందరిలాగే ఓ ప్రక్రియ పాటించాల్సిందేనని వ్యాఖ్య

### ప్రతిభ ఉన్న ఆటగాళ్లకు సుదీర్ఘ అవకాశాలు ఇవ్వడమే తమ విధానమని తెలిపిన ర్యాన్ టెన్ డచ్‌కేట్

### ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో భారత్ ఓటమి తర్వాత వైభవ్ ఎంపికపై పెరిగిన ఒత్తిడి

### ఇంగ్లండ్ పర్యటనలో అరంగేట్రం చేస్తే సచిన్ రికార్డు బద్దలు కొట్టనున్న వైభవ్

టీ20 ప్రపంచ ఛాంపియన్ అయిన భారత జట్టు, పసికూన ఐర్లాండ్ చేతిలో 0-2 తేడాతో సిరీస్ కోల్పోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఓటమి నేపథ్యంలో 15 ఏళ్ల బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని జట్టులోకి ఎందుకు తీసుకోలేదనే ప్రశ్న గట్టిగా వినిపిస్తోంది. ఈ చర్చపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డచ్‌కేట్ స్పందించాడు. వైభవ్ అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాడని, అయితే జట్టులోకి రావాలంటే మిగతా ఆటగాళ్లలాగే ఓ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని స్పష్టం చేశాడు.ఐర్లాండ్‌తో నిన్న జరిగిన రెండో టీ20లో కేవలం ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైన అనంతరం డచ్‌కేట్ మీడియాతో మాట్లాడాడు. వైభవ్ ఎంపిక గురించి ప్రశ్నించగా.. "అతను అంతర్జాతీయ క్రికెట్‌కు సంసిద్ధంగా ఉన్నాడనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, మూడు నెలల క్రితం మనం ప్రపంచకప్ గెలవడంలో సంజూ శాంసన్ కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో కూడా అతను బాగా రాణించాడు. జట్టులోని ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపడం, వారికి సుదీర్ఘ అవకాశాలు ఇవ్వడం మా విధానం. అందరిలాగే మేం కూడా వైభవ్‌ను ఆడించాలని ఉత్సాహంగా ఉన్నాం. కానీ, అతను కూడా అదే ప్రక్రియను దాటుకుని రావాలి. అతని ప్రతిభపై మాకు ఎలాంటి సందేహాలు లేవు" అని వివరించాడు. సిరీస్ ప్రారంభానికి ముందు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం.ఈ ఏడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ అసాధారణ ప్రదర్శన కనబరిచాడు. 230కి పైగా స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 776 పరుగులు సాధించి టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతేగాక 'మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్', 'ఎమర్జింగ్ ప్లేయర్' అవార్డులను కూడా కైవసం చేసుకున్నాడు. ఇంతటి అద్భుత ఫామ్‌లో ఉన్న ఆటగాడిని పక్కన పెట్టడంపై క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రస్తుతం భారత జట్టు తదుపరి టీ20 సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు బయల్దేరనుంది. జులై 1 నుంచి చెస్టర్-లీ-స్ట్రీట్‌లో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలోనైనా వైభవ్‌కు అవకాశం దక్కుతుందేమోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఈ సిరీస్‌లో అతను అరంగేట్రం చేస్తే, అతి పిన్న వయసులో భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడిన ఆటగాడిగా దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ (16 ఏళ్లు) రికార్డును బద్దలు కొడతాడు. అయితే, జట్టు యాజమాన్యం మాత్రం ప్రతిభ కన్నా అనుభవం, ప్రక్రియకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది.




# ఐర్లాండ్ మమ్మల్ని మించిపోయింది: శ్రేయస్ అయ్యర్

### పిచ్‌ను అర్థం చేసుకోవడంలో వెనుకపడ్డామన్న అయ్యర్

### బౌలింగ్, ఫీల్డింగ్‌లో ఐర్లాండ్‌ను ప్రశంసించిన కెప్టెన్

### యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌పై కెప్టెన్ ప్రశంసలు

### భారత్‌కు 2-0తో సిరీస్ ఓటమి

### వరుసగా 16 టీ20 సిరీస్‌ల విజయాలకు బ్రేక్

ఐర్లాండ్ చేతిలో టీ20 సిరీస్‌ను కోల్పోయిన తర్వాత భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పిచ్‌ను అర్థం చేసుకోవడంలో, పరిస్థితులకు తగ్గట్టుగా ఆడటంలో ప్రత్యర్థి జట్టు తమకంటే మెరుగ్గా వ్యవహరించిందని అంగీకరించాడు.ఐర్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో ఒక పరుగు తేడాతో ఓడిన భారత్.. రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో చేజార్చుకుంది. మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ప్రత్యర్థి ఆటతీరును ప్రశంసిస్తూ తమ జట్టు లోపాలను ప్రస్తావించాడు."పిచ్ ఎలా ప్రవర్తిస్తుందో మేం సరిగా అంచనా వేయలేకపోయాం. పరిస్థితులకు తగ్గట్టుగా ఆడటంలోనూ వెనుకబడ్డాం. సింగిల్స్‌ను డబుల్స్‌గా మార్చడంలో కూడా తేడా కనిపించింది. ఆ విషయంలో ఐర్లాండ్ మమ్మల్ని పూర్తిగా మించిపోయింది" అని అయ్యర్ చెప్పాడు.ఈ సిరీస్ తమకు నిరాశ కలిగించిందని, అయితే ఐర్లాండ్ చాలా ప్రొఫెషనల్‌గా ఆడిందని అయ్యర్ కొనియాడాడు. పిచ్‌పై వారికి స్పష్టమైన అవగాహన ఉందని, వారి ఫీల్డింగ్, బౌలింగ్ అత్యున్నత స్థాయిలో ఉన్నాయని ప్రశంసించాడు.టీ20 అరంగేట్రం చేసిన యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌పై అయ్యర్ ప్రశంసలు కురిపించాడు. ఐపీఎల్‌లో సాధించిన అనుభవాన్ని అతడు ఇక్కడ కూడా చక్కగా ఉపయోగించుకున్నాడని, అతడికి స్పష్టమైన బౌలింగ్ ప్రణాళికలు ఉన్నాయని తెలిపాడు. తొలి మ్యాచ్ ఆడిన సూర్యాంశ్ షెడ్గే కూడా ఈ అనుభవం నుంచి ఎంతో నేర్చుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.ఈ ఓటమితో భారత్ వరుసగా 16 టీ20 ద్వైపాక్షిక సిరీస్‌ల విజయ పరంపరకు తెరపడింది. అలాగే టీ20 కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రేయస్ అయ్యర్‌కు తొలి సిరీస్‌లోనే పరాజయం చవిచూశాడు. ఇక భారత్ జట్టు జులై 1 నుంచి ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుంది.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## 'జై భీమ్' కాంబో రిపీట్.. కేజీఎఫ్ నిర్మాతతో సూర్య కొత్త సినిమా





తమిళ స్టార్ హీరో సూర్య మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. విమర్శకుల ప్రశంసలు పొందిన 'జై భీమ్' తర్వాత ఆయన మరోసారి దర్శకుడు టీజే జ్ఞానవేల్‌తో జతకట్టారు. 'కేజీఎఫ్', 'కాంతార', 'సలార్' వంటి పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్లను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండడం విశేషం. ఈ సినిమా ముహూర్తపు వేడుకను సోమవారం (జూన్ 29) చెన్నైలో ఘనంగా నిర్వహించారు. సూర్య, హోంబలే ఫిల్మ్స్ కాంబినేషన్‌లో ఇదే తొలి చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో సూర్య సరసన హీరోయిన్‌గా కయాదు లోహర్ నటిస్తోంది. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఎస్.ఆర్. కతిర్ సినిమాటోగ్రాఫర్‌గా, ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా పనిచేయనున్నారు. కమర్షియల్ అంశాలతో కూడిన ఒక పవర్‌ఫుల్, గ్రిట్టి డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఇటీవలే రజనీకాంత్‌తో 'వెట్టైయాన్' సినిమాను తెరకెక్కించిన జ్ఞానవేల్, వెంటనే సూర్యతో ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. ఈ సందర్భంగా హోంబలే ఫిల్మ్స్, సూర్య మూడు దశాబ్దాల సినీ ప్రస్థానాన్ని, సినిమాల ఎంపికలో ఆయన నిర్భయ వైఖరిని ప్రశంసించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే శక్తివంతమైన, అర్థవంతమైన కథలను అందించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని నిర్మాత విజయ్ కిరగందూర్ పేర్కొన్నారు. ఇటీవలే 'కరుప్పు' చిత్రంతో విజయం అందుకున్న సూర్య, ఈ కొత్త ప్రాజెక్టుతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ సినిమా టైటిల్, విడుదల తేదీని ప్రకటించనున్నారు. కాగా, ఈ సినిమాపై హోంబలే ఫిల్మ్స్ ఓ ప్రకటన విడుదల చేసింది సూర్యతో మా ప్రయాణం.. గర్వంగా ఉంది: హోంబలే ఫిల్మ్స్ "ఇది ఆయన నిర్మించుకున్న కెరీర్. ఫ్రేమ్ ఫ్రేమ్‌కూ, సినిమా సినిమాకూ, ఫైట్ ఫైట్‌కూ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సృష్టించుకున్నారు. ఎన్నో నిజ జీవితాల బరువును మోసే పాత్రలలో జీవించారు. ఆయన కెరీర్ ప్రతీసారీ సౌకర్యాన్ని కాదని, ధైర్యాన్ని ఎంచుకుంది. మూడు దశాబ్దాలుగా తెరపై సత్యాన్ని ఆవిష్కరిస్తూ, తెర వెనుక కోట్లాది హృదయాలను గెలుచుకున్నారు. ఈ తరం అత్యంత నిర్భయ నటుడు, ఇప్పుడు తన కెరీర్‌లోనే అత్యంత భారీ వేదికపైకి అడుగుపెడుతున్నారు. అలాంటి నటుడితో సినిమా చేసే అవకాశం మాకు దక్కింది. హోంబలే ఫిల్మ్స్ తరపున 'ది వన్ - సూర్య'కు మేము గర్వంగా స్వాగతం పలుకుతున్నాము. సూర్య గారితో మా ఈ ప్రయాణం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఆయన నటన, మా నిర్మాణ విలువలు కలిసి ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తాయని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాము. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రష్మిక చేతి ముద్రలతో దర్శకుడి షర్ట్.. 'మైసా' నుంచి క్రేజీ అప్డేట్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న రవీంద్ర పుల్లే తాజాగా సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. రష్మిక చేతి ముద్రలతో ఉన్న ఓ షర్ట్‌ను ధరించిన ఫొటోను షేర్ చేస్తూ.. "మైసాతో సంతకం చేయించుకున్నా. రక్తపు మరకలు రాబోతున్నాయి" అని వ్యాఖ్యానించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. దర్శకుడి పోస్ట్‌పై రష్మిక కూడా సరదాగా స్పందించారు. "మనం ఈ అందమైన కళలో కొంచెం రక్తం, పసుపు కూడా కలిపి ఉండాల్సింది! తర్వాతిసారి కచ్చితంగా చేద్దాం" అని కామెంట్ చేశారు. నిర్మాణ సంస్థ అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సైతం "మట్టిలో సంతకం.. రక్తంతో జ్ఞాపకం. 'మైసా' షూటింగ్ లో ఉంది. మునుపెన్నడూ చూడని రీతిలో భావోద్వేగాలను, ధైర్యాన్ని తెరపైకి తీసుకువస్తున్నాం. 2026లో సినిమా థియేటర్లలోకి వస్తుంది" అని ప్రకటించింది. ఈ చిత్రంలో రష్మిక ఓ గిరిజన యువతిగా కనిపించనున్నారు. ఈ పాత్రకు శారీరక దృఢత్వంతో పాటు భావోద్వేగాలను పండించే నటన కూడా ఎంతో అవసరం. అందుకే ఈ సినిమాలోని భారీ యాక్షన్ సన్నివేశాల కోసం రష్మిక తీవ్రంగా శ్రమించారు. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంప్‌లో ఆమె రోజుకు 8 గంటలకు పైగా కఠినమైన స్టంట్స్, పోరాట విద్యల్లో శిక్షణ పొందారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ ఈ సినిమా యాక్షన్‌ను పర్యవేక్షిస్తున్నారు. కొద్ది నెలల క్రితం కేరళలో ఈ సినిమాకు సంబంధించిన ఓ సుదీర్ఘ షెడ్యూల్‌ను చిత్ర యూనిట్ పూర్తి చేసింది. ప్రముఖ స్టంట్ మాస్టర్ కెచా ఖంఫక్డీ నేతృత్వంలో ఈ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు. ఇటీవలే ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ సారథ్యంలో ఓ పాట చిత్రీకరణ కూడా పూర్తయింది. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేశ్ కీలక పాత్రలు పోషిస్తుండగా, జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.





## పవన్ కల్యాణ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన పూజా హెగ్డే..?

### అవకాశాలు తగ్గి వెనుకబడ్డ పూజా హెగ్డే

### 'ఓజీ 2'లో పూజా హెగ్డేను ఎంపిక చేసినట్టు సమాచారం

### గతంలో పవన్ సరసన ఛాన్స్ మిస్ అయిన పూజ

బుట్టబొమ్మ పూజా హెగ్డేకి కొంత కాలంగా అవకాశాలు తగ్గిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా హెగ్డే బంపర్ ఆఫర్ కొట్టేసినట్టు ఫిలిం నగర్ టాక్. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన ఛాన్స్ కొట్టేసినట్టు వార్తలు వస్తున్నాయి. పవన్, దర్శకుడు సుజిత్ కాంబినేషన్లో వచ్చిన 'ఓజీ' సినిమా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'ఓజీ 2' తెరకెక్కబోతోంది. ఈ సినిమాలో పూజా హెగ్డేను తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే పూజ లక్కీ ఛాన్స్ కొట్టేసినట్టే. గతంలోనే పవన్, పూజా హెగ్డే కాంబినేషన్ సెట్ అవ్వాల్సింది కానీ... కానీ, డేట్స్ సమస్య కారణంగా ఆగిపోయింది. హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్', క్రిష్ జాగర్లమూడి ప్రాజెక్ట్‌లలో మొదట పూజా పేరు వినపడినా వర్కవుట్ అవ్వలేదు. ఒకవేళ ఇప్పుడు 'ఓజీ 2' వార్త నిజమైతే... వరుస ఫెయిల్యూర్స్‌తో సైలెంట్ అయిన పూజా హెగ్డేకు, ఈ మెగా ప్రాజెక్ట్ ఒక స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ లా మారబోతోంది.

## అంత్యక్రియలు సర్కస్‌లా మారాయి.. రాధిక శరత్‌కుమార్ ఆవేదన

ప్రియమైన వ్యక్తిని చివరిసారి చూసే క్షణాలు జీవితంలో ఎంతో భావోద్వేగంగా ఉంటాయి. అలాంటి సమయంలో ప్రశాంత వాతావరణం ఉండాల్సిందిపోయి గందరగోళం నెలకొనడం బాధాకరమని ప్రముఖ నటి రాధికా శరత్‌కుమార్ అన్నారు. దర్శకుడు కె. భాగ్యరాజ్ అంత్యక్రియల సందర్భంగా ఎదురైన పరిస్థితులపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భాగ్యరాజ్‌కు నివాళు లర్పించేందుకు వచ్చిన వారి రద్దీతో అంత్యక్రియల వాతావరణం మారిపోతోందని రాధిక ఆవేదన వ్యక్తం చేశారు. దుఃఖించాల్సిన ప్రదేశం సర్కస్‌లా మారిందని వ్యాఖ్యానించారు. మనలో ఈ నిర్లక్ష్య ధోరణి ఎప్పుడు వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు బాధను పంచుకునే సమయంలో వారికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం, సినీ పరిశ్రమ కలిసి చర్యలు తీసుకోవాలని రాధిక కోరారు. అంత్యక్రియల సమయంలో జనసమూహం, మీడియా నిర్వహణకు స్పష్టమైన ప్రొటోకాల్ రూపొందించాలని సూచించారు. మృతులకు తగిన గౌరవం దక్కేలా సమష్టి నిర్వహణ ఉండాలని విజ్ఞప్తి చేశారు. భాగ్యరాజ్ మృతిపై రాధిక సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు చేశారు. 50 ఏళ్ల ప్రత్యేక స్నేహానికి ఇదే చివరి వీడ్కోలు అని పేర్కొన్నారు. భాగ్యరాజ్ గొప్ప కళాకారుడు, పరిణతి చెందిన రచయిత అని కొనియాడారు. ఆయనతో ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయని చెప్పారు. తమ కుటుంబానికి ఎప్పుడూ అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులకు తీరని లోటని అన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com